




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :126 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ బుధవారం 04 మార్చి 2026




## యూట్యూబ్‌లోనూ ప్రధాని మోదీ హవా..

**3 కోట్ల సబ్‌స్క్రైబర్లతో ప్రపంచ రికార్డు**

ప్రపంచ నేతల్లో అత్యధిక యూట్యూబ్ సబ్‌స్క్రైబర్లు కలిగిన వ్యక్తిగా రికార్డు

2



## రూ.100 కోట్ల ఆలయ భూమి కబ్జా అయింది: గుడివాడ అమర్నాథ్

అనకాపల్లిలోని కన్యాకాపరమేశ్వరి ఆలయ భూమి కబ్జా అయిందన్న గుడివాడ

భూ కబ్జాపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్

చంద్రబాబు ఆధ్వర్యంలో ఒక దొంగల ముఠా ఏర్పడిందని ఆరోపణ

2



ఉండవల్లిలో చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ

చంద్రబాబుతో సమావేశం అనంతరం పవన్ ప్రకటన

గ్రామాల అభివృద్ధికి నిధులు ఇస్తున్న సీఎంకు ధన్యవాదాలు తెలిపిన వైనం

## ఆర్థిక కష్టాల్లోనూ పంచాయతీలకు

# ప్రభుత్వం అండగా నిలుస్తోంది

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తూ, పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. మంగళవారం నాడు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు.అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో జరిగిన ఈ భేటీలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూఎస్, అటవీ శాఖలకు సంబంధించిన కీలక అంశాలపై ఇరువురూ చర్చించారు. ప్రధానంగా జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి, నిధుల వినియోగం, గ్రామీణ రోడ్ల నిర్మాణం వేగవంతం చేయడం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చ సాగింది. నియోజకవర్గాల వారీగా జరిగిన నిధుల కేటాయింపులపై కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేందుకు సీఎం పలు విలువైన సూచనలు చేశారని పవన్ తెలిపారు.రాష్ట్రంలోని కొన్ని పంచాయతీల్లో ప్రయోగాత్మకంగా చేపట్టిన 'మేజిక్ డ్రెయిన్ల' పనితీరును పవన్ ఈ సందర్భంగా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అన్ని పంచాయతీల్లో ఈ తరహా డ్రెయిన్లను నిర్మించడం ద్వారా పారిశుధ్య నిర్వహణను మరింత పకడ్బందీగా అమలు చేయవచ్చని వివరించారు. అలాగే, సాగునీటి పారుదల శాఖ పరిధిలోని డ్రైనేజీల్లో పూడికతీత పనులను వేసవిలోనే పూర్తి చేయాలని, దీనివల్ల పంటలు వేసే సమయానికి రైతులకు ఇబ్బందులు ఉండవని కోరారు. అటవీ శాఖ చేపట్టిన 'హనుమాన్ ప్రాజెక్ట్' వివరాలను కూడా పవన్ ముఖ్యమంత్రికి వివరించారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా సీఎం సూచనలను పాటిస్తూ ముందుకు సాగుతామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## అధికారం ఎవరికీ శాశ్వతం కాదు

జోగి రమేశ్ ఇంటిపై దాడులు జరుగుతుంటే పోలీసులు సైలెంట్ గా ఉన్నారన్న బుగ్గన

నేరస్తులకు రక్షణ కల్పిస్తున్నారా అని ప్రశ్న

అంబటిపై తప్పుడు కేసులు పెట్టారని మండిపాటు

చంద్రబాబు తన అనుభవాన్ని రాష్ట్రం కోసం ఉపయోగించాలని సూచన



2

## పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్‌ను రాజ్యసభకు నామినేట్ చేసిన బీజేపీ

జనవరిలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం?

చేసిన నితిన్ నబిన్

బీహార్‌లోని బాంకీపూర్ నుంచి నాలుగోసారి

ఎమ్మెల్యేగా గెలిచిన నితిన్ నబిన్

నబిన్‌తో సహా తొమ్మిది మంది పేర్లను

విడుదల చేసిన బీజేపీ



2

## కాంగ్రెస్‌లో అసమ్మతి లేదు..

**అంతా ఐక్యంగా ఉన్నాం**

- నేను, సిద్ధరామయ్య పాలు, తేనె లాంటి వాళ్లం: డీకే శివకుమార్

- సీఎం మార్పుపై ఇప్పటివరకూ చర్చించలేదని స్పష్టీకరణ

-పార్టీలో విభేదాలు సృష్టించేందుకు ప్రతిపక్షాల కుట్ర అంటూ ఆరోపణ



2

## టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడికి హైదరాబాద్ కోర్టులో ఊరట

టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు హైదరాబాద్ కోర్టులో భారీ ఊరట లభించింది. తనపై జరుగుతున్న విషప్రచారాన్ని నిలిపివేయాలని కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయస్థానం గ్యాగ్ ఆర్డర్ జారీ చేసింది. ఈ విషయాన్ని బీఆర్ నాయుడు స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.తనపై ఎలాంటి ఆధారరహిత, దుష్ప్రచార కథనాలను ప్రసారం చేయకూడదని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలను కోర్టు స్పష్టంగా ఆదేశించిందని ఆయన తెలిపారు. ఇప్పటికే ప్రచురితమైన లేదా ప్రసారమైన కథనాలను తక్షణమే తొలగించాలని కూడా ఆదేశాల్లో పేర్కొన్నట్లు వివరించారు. ఇదే సమయంలో గూగుల్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు సైతం సంబంధిత కంటెంట్‌ను తమ సైట్ల నుంచి తొలగించాలని కోర్టు ఆదేశించినట్లు నాయుడు పేర్కొన్నారు.తిరుమల ప్రతిష్ఠను దెబ్బతీయాలనే కుట్రలో భాగంగానే ఏఐ, మార్ఫింగ్ వీడియోల ద్వారా తనపై దుష్ప్రచారం చేశారని ఆయన ఆరోపించారు. ఈ చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.



"సత్యం చివరకు గెలుస్తుంది. ధర్మం వైపు నిలబడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

2

## జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఉప ముఖ్యమంత్రి

ఈ నెల 5న తన కుమారుడి వివాహానికి రావాలంటూ ఆహ్వానం

శుభాకాంక్షలు తెలిపిన జగన్



2

# యూట్యూబ్‌లోనూ ప్రధాని మోదీ హవా..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో తన ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకున్నారు. వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్‌లో ఆయన చానెల్ 3 కోట్ల (30 మిలియన్ల) సబ్‌స్క్రైబర్ల మైలురాయిని దాటింది. దీంతో ప్రపంచంలోని ప్రస్తుత, మాజీ దేశాధినేతల్లో యూట్యూబ్‌లో అత్యధిక సబ్‌స్క్రైబర్లు కలిగిన నేతగా ఆయన తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు. ఈ ఘనతతో డిజిటల్ కమ్యూనికేషన్‌లో మోదీకి ఉన్న పట్టు స్పష్టమవుతోంది.ప్రపంచవ్యాప్తంగా ఇతర నేతలతో పోలిస్తే మోదీ భారీ ఆధిక్యంలో ఉన్నారు. ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్న బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు జైర్ బోల్సోనారోకు కేవలం 66 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు మాత్రమే ఉన్నారు. ఇది మోదీ సబ్‌స్క్రైబర్ల సంఖ్యలో దాదాపు నాలుగో వంతు మాత్రమే. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పోలిస్తే ప్రధాని మోదీకి ఏకంగా ఏడు రెట్లు ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్లు ఉండటం గమనార్హం. దేశీయంగా చూస్తే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ యూట్యూబ్ చానెల్ కన్నా మోదీ చానెల్‌కు సుమారు మూడు రెట్లు ఎక్కువ మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), భారత జాతీయ కాంగ్రెస్ (×చీజ) పార్టీల అధికారిక చానెళ్ల కన్నా కూడా మోదీ వ్యక్తిగత చానెల్ సబ్‌స్క్రైబర్లు నాలుగు రెట్లు అధికంగా ఉన్నారు.కొన్ని రోజుల క్రితమే (ఫిబ్రవరి 26న) ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్ల (100 మిలియన్ల) ఫాలోవర్ల మార్క్‌ను అధిగమించారు. ఈ ఘనత సాధించిన తొలి ప్రపంచ నేతగా ఆయన రికార్డు సృష్టించారు. 2014లో ఇన్‌స్టాగ్రామ్‌లో చేరిన మోదీ, గత దశాబ్ద కాలంలో ప్రపంచ నేతల్లో అత్యంత చురుకైన, విస్తృతమైన ఫాలోయింగ్ ఉన్న ఖాతాను నిర్మించుకున్నారు. ఈ ప్లాట్‌ఫామ్‌లో రెండో స్థానంలో ఉన్న డొనాల్డ్ ట్రంప్‌కు 43.2 మిలియన్ల ఫాలోవర్లు ఉండగా, మోదీకి ఆయన కన్నా రెట్టింపు ఫాలోవర్లు ఉన్నారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో (15 మిలియన్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా (14.4 మిలియన్లు), టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ (11.6 మిలియన్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.ఇతర సోషల్ మీడియా వేదికలైన 'ఎక్స్' (ట్విట్టర్) లో ప్రధాని మోదీకి 10.63 కోట్ల మంది, ఫేస్‌బుక్‌లో 5.4 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఈ గణాంకాలు ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా యువతలో ప్రధాని మోదీకి ఉన్న విస్తృతమైన ఆదరణను, బలమైన సంబంధాలను తెలియజేస్తున్నాయి.

# రూ.100 కోట్ల ఆలయ భూమి కబ్జా అయింది:

సనాతన ధర్మం పేరుతో రాజకీయాలు చేసే నేతలు, కోట్లాది రూపాయల విలువైన ఆలయ భూములు కబ్జా అవుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు. అనకాపల్లి పట్టణ నడిబొడ్డున ఉన్న కన్యకాపరమేశ్వరి దేవాలయానికి చెందిన భూములు అక్రమంగా బదలాయించారంటూ ఆయన మండిపడ్డారు.వందేళ్ల క్రితం దాతలు కన్యకాపరమేశ్వరి ఆలయానికి 2 ఎకరాల 49 సెంట్ల భూమిని దానంగా ఇచ్చారని... అందులో ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ కోసం కొంత తీసుకోగా, మిగిలిన 1 ఎకరా 11 సెంట్ల స్థలం ప్రస్తుతం ఉందని అమర్నాథ్ తెలిపారు. దీని విలువ మార్కెట్ ధర ప్రకారం రూ.100 కోట్లకు పైగానే ఉంటుందని ఆయన వెల్లడించారు.దేవాదాయ శాఖకు చెందిన ఈ విలువైన భూమిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే అధికారం అధికారులకు ఎక్కడిదని ఆయన నిలదీశారు. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న భూమిని ప్రైవేట్ స్థలంగా చూపుతూ అధికారులు ఏ ప్రాతిపదికన నివేదిక ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఒక 'దొంగల ముఠా' ఏర్పడిందని, కూటమి నేతల అండతో ప్రభుత్వ, దేవాదాయ భూములను ఈ ముఠా దోచుకుంటోందని ఆరోపించారు. రూ.100 కోట్ల విలువైన ఈ భూమి ఇప్పటికే కౌలుదారుల పేరు మీదకు మారిందని, ఈ భారీ కుంభకోణంపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని అమర్నాథ్ డిమాండ్ చేశారు

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలి

నారాయణ ఖేడ్

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే పిఏకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణ్ ఎస్ఎఫ్ఐ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి స్వరాజ్ లు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగానికి కావాల్సిన నిధులు కేటాయించకపోవడంతో ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి అన్నారు.కొఠారి కమిషన్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధులు కేటాయించాలి కానీ గతంలో అరకొర నిధులు మాత్రమే కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ 8వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయి కాబట్టి వాటిని విడుదల చేయాలి.విద్యార్థులు తమ సమస్యలు చెప్పుకోవడానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం దారుణమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యాశాఖ మంత్రినీ నియమించే విధంగా చర్చలు జరపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న తన కుమారుడు విక్రమాదిత్య వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా జగన్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వధూవరులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. కాగా, తన కుమారుడి వివాహానికి రాజకీయ ప్రముఖులను ఆహ్వానిస్తూ భట్టివిక్రమార్క ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఏపీ సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తదితరులను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

# అధికారం ఎవరికీ శాశ్వతం కాదు

రాష్ట్రంలో రాజకీయ కక్ష సాధింపులు పరాకాష్ఠకు చేరాయని వైసీపీ నేత, మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ధ్వజమెత్తారు. మాజీ మంత్రి జోగి రమేశ్ నివాసానికి వెళ్లిన బుగ్గన ఆయనను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... జోగి రమేశ్ ఇంటిపై పెట్రోల్ బాంబులు, యాసిడ్ బాంబులతో దాడులు జరుగుతుంటే పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడమే కాకుండా, దాడులు చేసే వారికి ఎస్కార్ట్ ఇవ్వడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా లేక నేరస్థులకు రక్షణ కల్పిస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. రాజకీయ దాడులను మహిళలు ముందుండి నడిపించడం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎన్నడూ చూడని కొత్త సంస్కృతి అని ఆయన అన్నారు. మహిళలతో అసభ్యకరంగా మాట్లాడించడం, దాడులు చేయించడం వెనుక పెద్దల 'కోచింగ్' ఉందని ఆరోపించారు.మాజీ మంత్రి అంబటి రాంబాబు తన వ్యాఖ్యలపై పశ్చాత్తాపం వ్యక్తం చేసినప్పటికీ, ఆయనపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపడాన్ని బుగ్గన తప్పుబట్టారు. బాధితులపైనే కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని కూటమి నేతలు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు తన అనుభవాన్ని రాష్ట్రం కోసం ఉపయోగించాలి కానీ, ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు పెట్టడానికి కాదని అన్నారు.

# అంబరాన్నంటిన. హోలీ సంబరాలు

## ఆటపాటలతో విన్యాసం చేసిన గ్రామస్తులు





పుల్కల్

పుల్కల్ మండల కేంద్రంలో సోమవారం నాడు హోలీ పండుగను పురస్కరించుకొని గ్రామస్తులంతా కలిసి ఒకరికి ఒకరు రంగులు వేసుకోవడమే కాకుండా జానపద గేయాలతో చిందులు వేశారు ముఖ్యంగా గ్రామ సర్పంచ్ లావణ్య-కృష్ణారెడ్డి ఎప్పుడు చేయ లేని విధంగా స్థానిక బస్టాండ్ వద్ద డ్రమ్ములలో పలు రకాల రంగులను కలిపి అట్టి రంగులను ఒకరికి ఒకరు వేసుకోవడమే కాకుండా డిజె సౌండ్ ద్వారా హోలీ పండుగకు సంబంధించిన జానపద గీతాలు. ఇతర పాటలతో గ్రామ ప్రజలను ఆకట్టుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశారు దీంతో గ్రామ ప్రజలు హోలీ పండుగను అంగరంగ వైభవంగా కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని హోలీ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం కూడా ఇలాగనే హోలీ పండుగను జరుపుకునే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు గ్రామ సర్పంచ్ లావణ్య -కృష్ణారెడ్డి గారిని కోరారు అంతేకాకుండా ప్రతి ఒక్క పండుగను కుల మతాలకు అతీతంగా ఏ పండుగ వచ్చినా ఆ పండుగకు సంబంధించిన ఏర్పాట్లను చేసి గ్రామ ప్రజలను ఆదుకోవాలని పలువురు గ్రామ ప్రజలు కోరారు ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని హోలీ సంబరాలను అంగరంగ వైభోగంగా జరుపుకున్నారు దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# బ్యూటిషన్ రంగంలో పోతిరెడ్డిపల్లి గ్రామ మహిళకు నంది అవార్డు

హైదరాబాద్,మార్చ్ 03(

హైదరాబాదు లక్డీకపూల్ బిర్లా మందిర్ లోని భాస్కరాచార్య ఆడిటోరియంలో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారు సోమవారం మెగా ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సినీ నటుడు బాబు మోహన్ విచ్చేయగా కార్యక్రమంలో నృత్య, సామాజిక సేవకులకు,సింగర్ కు, అలంకరణల వారికి అలాగే మరికొన్ని రంగాలలో రాష్ట్ర స్థాయి నంది అవార్డులను గ్రహీతలకు అందజేశారు.అందులో భాగంగా అలంకరణ(బ్యూటిషన్) రంగంలో సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కత్తుల నర్మదా భాస్కర్ రెడ్డి నంది అవార్డుకు ఎంపికవగా సోమవారం సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా కత్తుల నర్మద మాట్లాడుతూ ఏ రంగంలో అయినా పట్టుదలతో,సమయస్ఫూర్తితో,కష్టపడి పని చేస్తేనే గుర్తింపు వస్తుందని,గత ఐదు సంవత్సరాలుగా కష్టపడి నేర్చుకొని పని చేస్తున్నానని అన్నారు.అందుకే మనకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని ఇష్టపడి,కష్టపడి పని చేస్తే ఏ రంగంలో అయినా ఉన్నతమైన లక్ష్యాన్ని సాధించవచ్చని అన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ




రాయికోడ్ 02మార్చి)

రాయికోడ్ మండలం పరిధిలోని హస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు పదవ తరగతి విద్యార్థులకు వార్షికపరీక్షల దృష్ట్యా రాయికోడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తన సొంత నిధులతో పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ప్రముఖులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత్తయ్య చేతులమీదుగా విద్యార్థులకు పరీక్షప్యాడ్ లను అందజేశారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ,విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.పరీక్షలు జీవితంలో ఒక ముఖ్యమైన దశ అని, ధైర్యంగా మరియు ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ,మంచి మార్కులు సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకువస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు పవన్ కుమార్, తరాసింగ్,ప్రసన్న,కవితకుమారి, ప్రశాంత్,రమేష్ మరియు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

# పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్‌ను రాజ్యసభకు నామినేట్ చేసిన బీజేపీ

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తమ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌ను బీహార్ నుంచి రాజ్యసభ ఎన్నికలకు నామినేట్ చేసింది. ఈ మేరకు ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ బీజేపీ ప్రకటన విడుదల చేసింది. నితిన్ నబిన్‌తో పాటు మరో ఎనిమిది మంది పేర్లను బీజేపీ ప్రకటించింది. నితిన్ నబీన్ జనవరిలో పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. బీహార్‌కు చెందిన ఆయన అంతకుముందు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పని చేశారు.గత సంవత్సరం జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపూర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధించారు. బీహార్ నుంచి పార్టీ అధ్యక్షుడి స్థాయికి చేరిన తొలి నాయకుడిగా గుర్తింపు పొందారు. నితిన్ నబిన్‌తో పాటు రాజ్యసభకు వెళ్లనున్న వారి పేర్లను బీజేపీ విడుదల చేసింది.బీహార్ నుంచి నితిన్ నబిన్‌తో పాటు శివేశ్ కుమార్ ఉన్నారు. అసోం నుంచి తెరాశ గోవాలా, జోగెన్ మోహన్, ఛత్తీస్‌గఢ్ నుంచి లక్ష్మీవర్మ, హర్యానా నుంచి సంజయ్ భాటియా, ఒడిశా నుంచి మన్మోహన్ సమాల్, సుజిత్ కుమార్, పశ్చిమ బెంగాల్ నుంచి రాహుల్ సిన్హా ఉన్నారు.10 రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాలకు మార్చి 16న ఎన్నికలు జరగనున్నాయి. 10 రాష్ట్రాలలోని ఆరింటిలో బీజేపీ లేదా మిత్రపక్షాలు అధికారంలో ఉన్నాయి. దీంతో బీజేపీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోనుంది. రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్న రాష్ట్రాలు మహారాష్ట్ర (7), తమిళనాడు (6), పశ్చిమ బెంగాల్ (5), బీహార్ (5), ఒడిశా (4), అస్సాం (3), తెలంగాణ (2), ఛత్తీస్‌గఢ్ (2), హర్యానా (2), హిమాచల్ ప్రదేశ్ (1) ఉన్నాయి.

# కాంగ్రెస్‌లో అసమ్మతి లేదు..

కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి మార్పు, నాయకత్వలేమిపై వస్తున్న వార్తలకు డిప్యూటీ సీఎం డి.కె. శివకుమార్ (డీకే) తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో పూర్తి ఐక్యత ఉందని, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో తన అనుబంధం 'పాలు-తేనె' లాంటిదని ఆయన అభివర్ణించారు.మంగళవారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడిన డీకే శివకుమార్.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీఎం సిద్ధరామయ్య ఇచ్చిన వివరణను సమర్థించారు. విపక్ష నాయకులు రాజకీయ దురుద్దేశంతోనే ఈ ఆరోపణలు చేస్తున్నారని, సీఎం అనుభవంతో మాట్లాడారని కొనియాడారు. "మా ఇద్దరి మధ్య బంధం పాలు-తేనెలా కలిసిపోయింది. అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుంది" అని వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి పదవి మార్పుపై ఇప్పటివరకూ ఎలాంటి చర్చ జరగలేదని డీకే స్పష్టం చేశారు. అలాగే, కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) అధ్యక్షుడిగా తాను ఆరేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మార్చి 10న ప్రత్యేక విందు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కేపీసీసీ అధ్యక్ష పదవిలో తన కొనసాగింపుపై స్పందిస్తూ.. కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి, ప్రతిపక్ష నేత ఆర్. అశోక్ చేసిన ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు నిరాధారమైనవని సీఎం సిద్ధరామయ్య ఇదివరకే కొట్టిపారేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమ మధ్య విభేదాలు సృష్టించేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని, కానీ తాము పార్టీ హైకమాండ్‌కు కట్టుబడి ఉన్నామని ఇద్దరు నేతలు మరోసారి స్పష్టం చేశారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ మార్పు విషయంపై సీఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డీకే తెలిపారు.

విజేత



# జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం పంచాయతీ పరిధిలోని రైతులకు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

విజేత జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం పంచాయతీ పరిధిలోని అర్హులైన రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంగళవారం పంపిణీ చేశారు. వంకవారిగూడెం పంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి రైతుకు భూమిపై స్పష్టమైన హక్కు, భద్రత కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తోందన్నారు. రైతు భూమి అతని ఆస్తి మాత్రమే కాకుండా కుటుంబానికి భవిష్యత్తు భరోసా అని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల రైతులకు రుణాలు, పథకాలు, సబ్సిడీలు పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. భూ రికార్డుల శుద్ధి, పారదర్శకత మరియు



రైతుల హక్కుల పరిరక్షణలో ఈ పాస్ పుస్తకాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. రైతుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమను రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, కోల మధు, నాలి శ్రీనివాస్, మద్దాల నారాయణ, దేవుడు శ్రీనివాస్, ఎడ్లపల్లి శేషగిరిరావు, తమ్మన సాంబశివరావు, స్థానిక సర్పంచ్, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, రి-సర్వే డిటి పెద్దిరాజు, అధికారులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

రైతుల హక్కుల పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలకు స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# భక్తులకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు

### -అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పట్టణ గ్రామ దేవత శ్రీ బలుసులమ్మ తల్లి జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మార్చి 12 నుంచి 22 వరకు నిర్వహించే అమ్మవారి జాతర ఏర్పాట్లను పట్టణ విద్యుత్ తీకరణ పనులను ఆయన మంగళవారం ద్విచక్ర వాహనంపై పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచి కాక దేశ విదేశాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పూర్తిస్తాయిలో సదుపాయాలు కల్పించవలసిన అవసరం ఉందన్నారు. గతంలో తాను మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు జాతర నిర్వహించామని తిరిగి 12 సంవత్సరాల తర్వాత జాతర నిర్వహించే అవకాశం అమ్మవారి కృపనేని అన్నారు. అత్యంత వైభవంగా



జాతరను నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పట్టణంలో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరియాలని నిర్వాహకులకు సూచించారు. పట్టణ ప్రముఖులు నియోజవర్గంలో వివిధ గ్రామాల చెందిన దేవాలయ కమిటీల నిర్వాహకులు జాతరలో



పాల్గొనాలని ఏర్పాట్లు పరిరక్షించాలని కోరారు. అనంతరం పట్నంలోని ఎస్వీ రంగారావు సెట్లు వద్ద పురపాలక సంఘం ఏర్పాటు చేస్తున్న ఫుడ్ జోన్ ను ఆయన పరిశీలించారు. పట్టణ ప్రజలకు సాయంకాల సమయంలో ఆహ్లాదం కలిగించే విధంగా ఫుడ్ జోన్ ను తీర్చిదిద్ది నాణ్యమైన ఆహారాన్ని అందజేయాలని సంబంధిత శాఖ అధికారులు ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో జాతర ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు శ్రీరంగం అంజిబాబు, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, జనసేన పట్టణ అధ్యక్షుడు వచానపల్లి కాశి, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్ల బాబి, అయిపోయిన వెంకటరామయ్య, మద్దాల మణికుమార్, చాపల రమేష్, కోడే కాళీ, నల్లగంచి రాంబాబు, దాగరపు శీను, గట్టెం నాని పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:

ముఖ్యమంత్రి సహాయ నిధిలో 46 మంది లబ్ధిదారులకు మంజూరైన 27 లక్షల పద్నాలుగు వేల 327 రూపాయలు చెక్కులను శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. కూటమి ప్రభు త్వం వచ్చిన తర్వాత మొత్తం 754 మంది లబ్ధిదారులకు ఇప్పటివరకు 5,02,44,550.00 అందించామని ఎమ్మెల్యే తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్, వర్తనపల్లి కాశి,



పుల్లా బాబి, అడపా ప్రసాద్, కసిరెడ్డి మధులత, కిలపర్తి వెంకటరా వు, దాసరి అప్పన్న, పట్టణాల రాంపండు, చెరుకూరి సోమశేఖ ర్, మద్దాల మణికుమార్, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, పాలూరి వెంకటేశ్వరరావు, దాగరపు శ్రీను, బైన పాలపు ముఖేష్ కవల రాజేశ్వరి పాల్గొన్నారు.

# రూ.31 కోట్లతో 28 ఓవర్ హెడ్ ట్యాంకులు పూర్తి

### - రేపల్లెలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్.

రేపల్లె

రేపల్లె నియోజకవర్గంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా భారీ ప్రణాళిక అమలవుతోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రూ.31 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 28 ఓవర్ హెడ్ ట్యాంకులు మరియు పైప్‌లైన్ పనులు పూర్తికి చేరుకున్నాయని ఆయన వెల్లడించారు. నియోజకవర్గ అభివృద్ధిని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని మంత్రి పేర్కొన్నారు. త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్య వంటి మౌలిక వసతుల బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. “ఇంటింటికి కుళాయి” లక్ష్యంతో ప్రతి గ్రామానికి శుద్ధమైన త్రాగునీరు అందించేందుకు అధికారులు, ఇంజినీరింగ్ విభాగాలతో తరచూ సమీక్షలు నిర్వహిస్తూ పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పనులు పూర్తిచేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో సంవత్సరాలుగా నెలకొన్న నీటి కొరత సమస్యలు ఈ ప్రాజెక్టుల ద్వారా పూర్తిగా నివృత్తి కానున్నాయని తెలిపారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవడం తన విధిగా భావిస్తున్నానని మంత్రి అన్నారు. రేపల్లె అభివృద్ధి దిశగా దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు సాగుతూ “ప్రజలతో కలిసి ప్రజల కోసమే” అనే ధ్యేయంతో సేవలందిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఈ అభివృద్ధి పనులకు సహకరించాలని మంత్రి పిలుపునిచ్చారు



# టిడ్ కో లబ్ధిదారులకు న్యాయం చేస్తాం

### -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:

టిడ్కో గృహాల లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించి పూర్తి న్యాయం చేస్తామని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. టిడ్ కో గృహ సముదాయా లను ఎమ్మెల్యే మంగళవారం సందర్శించి లబ్ధిదారుల సమస్యలను తెలుసుకున్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో లబ్ధిదారులు కష్టాల పాలయ్యారని ఆయన విమర్శించారు. ఈ సమస్యను శాసనసభలో మాట్లాడి ముఖ్యమంత్రి సహకారంతో లబ్ధిదారులందరికీ పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పై అంతస్తులు ఉన్నవారికి ఎదురవుతున్న సమస్యలు పరిష్కరిస్తామని, మెట్లు ఎక్కలేని వారి సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. మొదట ప్రయోగాత్మకంగా తన సొంత నిధులతో ఏర్పాటు చేశామని, నిర్వహణ పరిశీలించిన అనంతరం అన్ని గృహాలకు లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన గృహ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ గృహాలను వేరొకరికి అమ్ముకోవడం సరికాదన్నారు. చదరపు అడుగుకు రూ.1890 వ్యయంచేసి 5340 ఇళ్ళు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించారన్నారు. గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించకుండా, కట్టిన సొమ్ము తిరిగి ఇవ్వకుండా ఎన్నో కష్టాలకు గురి చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కారించి న్యాయం చేస్తుందని కాలనీ లో త్వరలో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ ఎస్ బాబు, ఎమ్మార్వో రాజరాజేశ్వరి, తాడేపల్లిగూడెం మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు, నవాబుపాలెం సొసైటీ కమిటీ చైర్మన్ అడపా ప్రసాద్, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లా బాబి, చాపల రమేష్, మద్దాల మణికుమార్, వాడపల్లి సుబ్బరాజు, తోటరా జి, అడపా తిలక్ పాల్గొన్నారు




# ఘనంగా రంజాన్ తోఫా పంపిణీ

విజేత,(నరసాపురం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పట్టణంలో అంజుమన్ కమిటీ సెక్రటరీ ఎం.డి. దావుద్ ఖాన్ వారి సోదరుల ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫా కింద నిత్యావసర సరుకులు, బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ, రంజాన్ పండుగ పరస్పర ప్రేమ, సోదరభావం మరియు దాతృత్వానికి ప్రతీక అని కొనియాడారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు



ఐకమత్యంతో ముందుకు సాగాలని, ముస్లిం సోదరుల అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మానవత్వం, శాంతి మరియు క్రమశిక్షణ వంటి ఉన్నత విలువలను చాటిచెప్పే ఈ పవిత్ర మాసంలో, అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, డీసీసీబీ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కన్వీనర్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, గౌతమి కళాశాల సెక్రటరీ దుర్గాప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వర రావు, సంకు భాస్కర్ నాయుడు, మౌలాలి ఖాన్, ఖాజా, అలీషా, షాబాజీ షరీఫ్, ఖమ్రుద్దీన్, ఆయుబ్ ఖాన్, నాగిడి రాంబాబు, ఎలమంచిలి విజయ్ మరియు తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు

# ఘనంగా అన్న సమారాధన

### రూ. 50,116 విరాళం అందజేసిన వడ్డి దంపతులు





విజేత , (పెంటపాడు) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం నియోజక వర్గం పెంటపాడు మండలం కస్పా పెంటపాడులో వెలసిన శ్రీ శ్రీ పెంట్లమ్మ అమ్మవారి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు సతీమణి సుధాతో హాజరయ్యారు. వారికి గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రఘురామ్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ సేవా కార్యక్రమాల కోసం వారు రూ. 50,116/- విరాళాన్ని కమిటీ సభ్యులు అందజేశారు. అనంతరం రఘురామ్ మాట్లాడుతూ పౌర్ణమి పర్వదినాన అమ్మవారి సేవలో పాల్గొనడం తన అదృష్టమ న్నారు. పెంట్లమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలే కాకుండా, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చైర్మన్ పంతం శేఖర్, మల్లెల ప్రసాద్, నరాలశెట్టి సంతోష్, చోడగిరి ఉమర్, కంబాల కొండయ్య, గోక వెంకటేశ్వరరావు, చంద్రయ్య, అల్లాడి వెంకటేశ్వరరావు, కాకి చిన్ని, కటారి పెద్దబ్బులు, ఇమంది లక్ష్మయ్య, గొర్రెల శ్రీనివాస్, కైగాలా శ్రీనివాస్, వింజమూరు శ్రీనివాస్, బాపన్న, అంజిరెడ్డి, కిరణ్ రెడ్డి, రెడ్డి సూరిబాబు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలు బలోపేతానికి గ్రామస్తులు సహకరించాలి

### -ఎంపీడీవో సిహెచ్ నాగార్జున్ రావు

దేవరపల్లి. విజేత :

దేవరపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రభుత్వం నిర్దేశించిన విధంగా టాక్స్ మరియు నాన్-టాక్స్ వసూళ్లు నిర్వహించబడుతున్నవి. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలుకావాలంటే పంచాయతీల ఆర్థిక వనరులు బలపడటం అత్యంత అవసరం. అని దేవరపల్లి ఎంపీడీవో నాగార్జున రావు అన్నారు. మండలంలోని ఎర్నగూడెం గ్రామంలోగ్రామ పంచాయతీ సిబ్బంది గృహ పన్ను, నీటి పన్ను, వ్యాపార లైసెన్స్ ఫీజులు మరియు ఇతర నాన్-టాక్స్ వసూళ్ల కొరకు ఇంటింటికి వచ్చి వసూళ్లు నిర్వహించనున్నారు. కాబట్టి ప్రతి గ్రామస్తుడు తమకు విధించిన పన్నులను సమయానికి చెల్లించి గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలనిగ్రామాలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, కాలువల శుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధి వంటి పనులు పంచాయతీ ఆదాయంతోనే కొనసాగుతాయి. అందువల్ల పన్నులు చెల్లించడం ప్రతి పౌరుని బాధ్యతగా భావించవలెను.

అలాగే గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పంచాయతీ సిబ్బందికి పూర్తి సహకారం అందించి వసూళ్లు సాఫీగా జరిగేలా అలాగే ఈ నెల 15 వ లోగా అన్ని పన్నులు చెల్లించే విధముగా సహకరించ వలసిందిగా కోరడమైనది. ప్రజల సహకారంతో దేవరపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం చెంది అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని ఎంపీడీవో నాగార్జున రావు సూచించారు



# జనసేన తోనే అభివృద్ధి సాధ్యం -ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: జనసేన అధ్యక్షులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సమర్ధ నాయకత్వాన్ని బలపరిచి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని శాసనసభ్యు లు, ప్రభుత్వవిప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం పలువురు వైసీపీకి చెందిన కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. వారిని జనసేన కండువాతో ఆయన సాదరంగా ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనసేన పార్టీతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. పవన్ నిజాయితీ, పరిపాలన దక్షత లను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. గత వైసిపి హయాంలో గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీ లు లేక,సర్పంచులకు, ఎంపీటీసీలకు గౌరవం లేక నియంత పాలన సాగిందని విమర్శించారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన సర్పంచుల ను గౌరవించకుండా నేనే రాజు నేనే మంత్రి అనే పద్ధతిలో పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆరోపిం చారు. కూటమి అధికారం చేపట్టిన మొదటి రోజు నుంచి పవన్ కళ్యాణ్ గ్రామాభివృద్ధిపై దృష్టి సారించారనిన్నారు. సాకీ నిధులు వేల కోట్ల రూపాయల తీసుకువచ్చారని, జలజీవన్ మిషన్ ద్వారా పల్లెలకు రక్షిత మంచినీటిని అందజేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామానికి రోడ్లు, డ్రైనేజీ లు నిర్మించి ప్రగతి బాట పట్టించారని వివరించారు. పల్లెల్లో ప్రశాంత వాతావరణం ఏర్పడే విధంగా రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలకు కృషి చేయాలని కోరారు. అందువల్ల పంచాయతీలకు ప్రత్యేక నిధులు వచ్చి వేగంగా అభివృద్ధిని సాధించే అవకాశం ఉంటుందన్నారు. కార్యకర్తల ప్రతి కష్టాన్ని పార్టీ గుర్తిస్తుందని, ప్రతి ఒక్కరు జనసేన గెలుపుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తాడేపల్లి గ్రామీ ణ మండలం పట్టెం పాలెం, మారంపల్లి, పెంటపాడు



మండలం రావి పాడు నుంచి 250 మంది వైసీపీ కార్యకర్తలు నాయకులు రావిపాడు గ్రామం నుంచి దేవా వెంకటరమణ, మారంపల్లి నుంచి యువరాజు వారి మిత్రబృందం, పట్టింపాలెం గ్రామం నుంచి దళిత సోదరులు, జనసేన లో చేరారు. అడపా ప్రసాద్ పుల్ల బాబి వర్తనపల్లి కాశి , చాపల రమేష్ బైనిపాలెం ముకేష్, ద్వారబంధం సురేష్, మద్దాల మణికుమార్, గట్టెం నాని పాల్గొన్నారు

# అరెస్టులకు నిరసనగా సిఐటియు ఆందోళన.

విజేత పోలవరం
ప్రజాస్వామ్య వియుత్తంగా శాంతి మార్గంలో చేస్తున్న అంగన్వాడీల ఉద్యమంపై రాష్ట్ర ప్రభుత్వం అణచివేయాలని చూస్తున్న అక్రమ అరెస్టులు నిరసనగా సిఐటియు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మంగళవారం పోలవరం మెయిన్ బజార్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద తమ నిరసనను చేపట్టారు. సమస్యలను పరిష్కరించాలంటూ జీతాలు పెంచాలంటూ తమ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ధర్నా కార్యక్రమం ను ఉద్దేశించి సిఐటియు మండల కార్యదర్శి పి ఎల్ ఎస్ కుమారి మాట్లాడుతూ అంగన్వాడీల జీతాలు పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం సాచివేత ధోరణి అవలంబించడం సరైన విధానం కాదన్నారు. చిరు ఉద్యోగులైన మాకు వేతనాలు పెంచడానికి వెనకడుగు వేస్తున్న ప్రభుత్వం ఎమ్మెల్యేలు జీతాలు మాత్రం 30 శాతం ఎలా పెంచిందని ప్రశ్నించారు. కనీస వేతనముగా నెలకు 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విజయవాడలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న అంగన్వాడీలను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరెస్టు చేయడమే కాకుండా మహిళలని కూడా చూడకుండా ఇతర ప్రాంతాల పోలీస్ స్టేషన్లకు తరలించడం దారుణమని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు జీతాలు పెంచమని ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్, ఉపాధ్యక్షులు బొరగం భూచంద్రరావు, తామా బాలకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మడివి చలపతిరావు, అంగనవాడి వర్కర్లు మరియు హెల్పర్లు వేణి ,పద్మావతి ,వాసవి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# 28, 29 తేదీల్లో బీజేపీ ప్రశిక్షణ తరగతులు

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: స్థానిక పట్టణ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో 'దీన్ దయాల్ ఉపాధ్యాయ అభియాన్' ప్రశిక్షణా కార్యక్రమ నిర్వహణపై పార్టీ నేతలు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 28, 29 తేదీల్లో తాడేపల్లిగూడెం మండలం చిన తాడేపల్లిలోని 'విహాన్ ఫంక్షన్ హాల్' వేదికగా ఈ శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, నియోజకవర్గ ఇంచార్జ్ ఈతకోట భీమశంకరరావు (తాతాజీ) వెల్లడించారు. పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, యువమోర్చా రాష్ట్ర నేత పైడికొండల సింధు తదితరులు పాల్గొని ప్రశిక్షణ



ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు.

పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు. ఇదే వేదికపై పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలుగా గోక మహాలక్ష్మిని నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి అధికారికంగా ప్రకటించి, ఆమెకు బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్



సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, ఓబిసి మోర్చా జోన్ ఇంచార్జ్ అయినం బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు ప్రసాద్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు పత్స గోపాలకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబుతో పాటు సింగం జగపతి రామయ్య, చిట్యాల రాంబాబు, పడాల కావ్య రెడ్డి, కసిరెడ్డి నాగదుర్గ పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కళ్యాణమల్లేశ్వరుని దివ్య రథోత్సవం

## విచ్చేసిన జన సందోహం-ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాదిమంది వీక్షణ





బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె ప్రతినిధిమండల కేంద్రమైన భట్టిప్రోలులో వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి దివ్య రథోత్సవంను సోమవారం అత్యంత కన్నుల పండువ గా నిర్వహించారు. ఆదివారం రాత్రి భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం అత్యంత ఘనంగా జరిగింది. కళ్యాణోత్సవంలో జొన్నాదుల వెంకట వరప్రసాద్ - పద్మజ దంపతులు పాల్గొన్నారు. ముందుగా ఎదురు కోల నిర్వహించారు. అత్యంత సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించిన రథంపై కళ్యాణ మల్లేశ్వరుని ప్రతిష్టించారు. అనంతరం రథం ముందు అన్నం ను వారబోసి రథంగా హోమాన్ని జరిపారు. ఈ సందర్భంగా వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు,గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి, దేవస్థానం ట్రస్టీలు కొడాలి రామశాస్త్రి,కొడాలి శంకరరావు,కొడాలి పానకాలరావు,కొడాలి లక్ష్మీ కాంతారావు, దేవాదాయశాఖ మేనేజర్ ఎం శ్రీనివాసరావు లు పాల్గొన్నారు. హోమం పూజను దండిబోట్ల రాజేంద్రప్రసాద్,కౌత సత్య వెంకట నాగరాజేష్ లు జరిపించారు. అనంతరం వేలాదిమంది భక్తులు రథం కు రెండు వైపులా నున్న మోకులను చేత బట్టి హర హర శంభో శంకర, శివ శివ అంటూ రథాన్ని ముందుకు లాగారు. దారి పొడవునా కళ్యాణమల్లేశ్వరునికి భక్తులు, మహిళలు హారతులిచ్చి టెంకాయలు,పూలు, పండ్లు సమర్పించుకున్నారు. స్వామి వారి అత్తవారిల్లుగా పేరొందిన అద్దేపల్లి అమ్మవారి చెట్టు వద్దకు వెళ్ళిన అనంతరం అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి రథాన్ని కోవెలకు సమీపానికి చేర్చారు. ఈ రథోత్సవాన్ని ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాదిమంది భక్తులు తిలకించారు. భట్టిప్రోలు మండలంలోని భక్తులే కాక ఇతర గ్రామాల నుంచి వందలాదిమంది భక్తులు విచ్చేసి స్వామివారి రథోత్సవాన్ని తిలకించారు.ఈ సందర్భంగా భట్టిప్రోలు-అద్దేపల్లి ఆర్యవైశ్య మహిళా సంఘం,భట్టిప్రోలు వాసవి క్లబ్,వాసవి కుబేర వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు,బిస్కెట్ల ప్యాకెట్లు,తాగునీటి ప్యాకెట్లు అందజేశారు.ఈ కార్యక్రమాలను దేవాలయ కార్యనిర్వహణాధికారి ట్రస్టీలు అద్దేపల్లి..భట్టిప్రోలు పద్మశాలియ బహూత్తమ సంఘం నాయకులు,యువకులు పర్యవేక్షించారు. రథోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేమూరు సిఐ పసుపులేటి వీరాంజనేయులు ఆధ్వర్యంలో భట్టిప్రోలు ఎస్సై ఎం శివయ్య పర్యవేక్షణలో భట్టిప్రోలు, వేమూరు,నగరం, చెరుకుపల్లి,అడవుల దివి,నిజాంపట్నం తదితర పోలీస్ స్టేషన్ ల నుంచి సుమారు 80 మంది సిబ్బంది పాల్గొని పటిష్ట బందోబస్తు నిర్వహించారు. చొప్పదారులైన బట్టు వామనేశ్వరరావు, నందం ప్రసాద్, ఆకురాతి వీరాస్వామి, వెంకటేశ్వరరావులు రధమును చాకచక్యంగా పయ నింప జేశారు.

# రేపల్లెలో ఫైర్ క్రాకర్స్ గోదాములపై డీఎస్పీ శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీలు.

రేపల్లె
ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రేపల్లె డివిజన్ డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు శనివారం రేపల్లె, చెరుకుపల్లి, నగరం ప్రాంతాలలోని ఫైర్ క్రాకర్స్ గోదాములను ఆకస్మికంగా తనిఖీ చేశారు.




గోదాములలో భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక పరికరాల ఏర్పాటు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, లైసెన్స్ నిబంధనల అమలు వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సక్రమంగా పాటిస్తున్నారా లేదా అన్న విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సందర్భంగా ప్రజల భద్రత దృష్ట్యా గోదాం యజమానులకు పలు సూచనలు చేశారు. అగ్నిమాపక పరికరాలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని, గోదాములలో అధికంగా సరుకు నిల్వ చేయకూడదని, భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీఎస్పీ శ్రీనివాసరావు తో పాటు
పోలీసు సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు

# అరెస్టులపై ఆర్డీవో కార్యాలయం ముందు అంగన్వాడీల నిరసన.

రేపల్లె
అంగన్వాడీ కార్యకర్తల అరెస్టులను ఖండిస్తూ ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రేపల్లెలోని ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అన్యాయంగా



అరెస్టులు చేసి కార్మికుల హక్కులను అణగదొక్కుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సింగం వాణిశ్రీ మాట్లాడుతూ, అంగన్వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న సమయంలో అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. వెంటనే అరెస్టయిన వారిని విడుదల చేయాలని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్చలకు రావాలని డిమాండ్ చేశారు.ఈ నిరసనలో ఏఐటీయూసీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ బాపట్ల జిల్లా సభ్యురాలు సింగం వాణిశ్రీ, ఏఐటీయూసీ నియోజకవర్గ నాయకులు కోన శ్రీను, ఏఐటీయూసీ బాపట్ల జిల్లా కౌన్సిల్ సభ్యులు పడవాటి బిక్షాలు, పర్వీన్ బేగం, రమాదేవి, బుజ్జి, నసీమ సుల్తాన్, నాగలక్ష్మి, సౌందర్య, భువన తదితరులు పాల్గొన్నారు.చివరగా తమ డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు

# వాడరేవుపిడుగురాళ్ల జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

## మహిళతో పాటు ఏడు గేదెల మృతి

బాపట్ల జిల్లా ఇన్చార్జి
బాపట్ల జిల్లా: వాడరేవు నుండి పిడుగురాళ్లకు వెళ్లే జాతీయ రహదారి167పై సోమవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అశోక్ లేలాండ్ మినీ వ్యాన్ అతివేగంగా వెళ్లి రోడ్డుపై నడుస్తున్న మహిళను మరియు ఆమె వెంట ఉన్న గేదెలను ఢీకొట్టింది.
స్థానికుల సమాచారం మేరకు ప్రమాదానికి ప్రధాన కారణం వాహనం అతివేగమేనని తెలుస్తోంది.
ఈ ప్రమాదంలో చీరాల మండలం ఈపురుపాలెం గ్రామం స్థావరం పాలెంకు చెందిన కొమ్మనబోయిన సుబ్బయ్యమ్మ (60) అక్కడికక్కడే మృతి చెందారు.ఆమె తనకు చెందిన గేదెలను పొలంలో మేపుకుని ఇంటికి తీసుకెళ్తుండగా ఈ విషాదం జరిగింది. ప్రమాదంలో మొత్తం ఏడు గేదెలు



కూడా మృత్యువాత పడ్డాయి.సంఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ దుర్ఘటనతో ఆ ప్రాంతమంతా దుఃఖంలో మునిగిపోయింది. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# రసాలయ కళా సమితి ఆధ్వర్యంలో హోలీ పండుగ సందర్భంగా యాచకులకు నూతన వస్త్రాలు అల్పాహారం అందజేత

రేపల్లె
రేపల్లె రసాలయ కళా సమితి ఆధ్వర్యంలో హోలీ పండుగ సందర్భంగా స్థానిక చంద్రమౌళి పార్క్ ప్రక్కనగల అభయ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద గల యాచకుల కు నూతన వస్త్రాలు అల్పాహారం అందజేసినట్లు కళా సమితి కార్యదర్శి కోడె గౌరీశంకర్ తెలిపారు కీర్తిశేషులు కోడే అప్పారావు సరోజినీ దేవిల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు మానవసేవే మాధవసేవ అని భావించి నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు కుల మత భేదాలు మరిచి చిన్న పెద్ద అందరూ కలిసి సంతోషంగా జరుపుకునే పండుగ హోలీ అని ఆయన అన్నారు చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోలీ పండుగ జరుపుకుంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కళా సమితి సభ్యులు మల్లెల రామచంద్రరావు కన్నా నటరాజు వై రామాంజనేయులు సాంబశివరావు శివశంకరరావు పి శాంతారావు ఏ శ్రీనివాసరావు శ్రీను తదితరులు పాల్గొన్నారు

